www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

సోమవారం 18, ఆగస్టు 2025 | పేజీలు: 04



## ప్రజల మనసు గెలిచిన నాయకురాలు

# ఝాన్సీరెడ్డి

- 'పాలకుర్తి గడ్డ.. ఝాన్సీ అమ్మ అడ్డ' అనే నినాదాలతో హోరెత్తుతున్న నియోజకవర్గం
- నేడు హనుమాండ్ల ఝాన్సీరెడ్డి జన్మదినం
- జనహృదయ నేత జన్మదిన వేడుకలకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్న పాలకుర్తి ప్రజానీకం

పాలకుర్తి, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-ఆగస్టు 18:

సాధారణంగా డబ్బు సంపాదించడం, పేరు తెచ్చుకోవడమే లక్ష్యంగా చాలామంది జీవిస్తుంటారు. కానీ, సమాజానికి ఏదైనా చేయాలనే తపనతో, తన సొంత కష్టాన్ని సైతం లెక్కచేయకుండా ముందుకొచ్చిన ఒక గొప్ప మహిళ గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఆవిడే పాలకుర్తి నియోజకవర్గ మిగతా 2లో..








# ప్రజల మనసు గెలిచిన నాయకురాలు ఝాన్సీరెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి. అమెరికాలో ఉన్నత జీవితాన్ని వదులుకొని తన మాతృభూమికి వచ్చిన ఝాన్సీ రెడ్డి, తాను పుట్టిన ఊరు ఏది అన్నది కాదు.. సమాజానికి ఏమి చేశాం అన్నదే ముఖ్యం అని నిరూపించారు. ముఖ్యంగా పాలకుర్తి నియోజకవర్గంలో ఆమె తీసుకొచ్చిన మార్పులు అసాధారణమైనవి. అనాథలకు అమ్మగా, పేదలకు భరోసాగా, విద్యకు సరస్వతిగా, ఆరోగ్యానికి సంజీవనిలా ఆమె చేసిన సేవలు అపారమైనవి. అందుకే పాలకుర్తి ప్రజలు ఆమెను జేజమ్మ అని ఆప్యాయంగా పిలుచుకుంటున్నారు. రాజకీయంగా కూడా ఝాన్సీ రెడ్డి చూపిన తెగువ మామూలుది కాదు. తన కోడలు యశస్వినిరెడ్డిని బరిలోకి నిలబెట్టి విజయం సాధించడం ఆమె రాజకీయ వ్యూహానికి నిదర్శనం.



దశాబ్దాల రాజకీయ అనుభవం ఉన్న ఎర్రబెల్లి దయాకర్ రావు లాంటి నాయకుడిని తన వ్యూహాలతో ఎన్నికల్లో ఓడించి, పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ కి కొత్త ఊపిరి పోశారు. ప్రజలందరినీ ఏకతాటిపైకి తీసు కొచ్చి, ప్రతిపక్షాలకు ముచ్చెమటలు పట్టించిన ఝాన్సీ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రత్యేకంగా ప్రశంసించడం విశేషం. కేవలం రాజకీయ విజయాలు కాదు, ఝాన్సీ రెడ్డి దృష్టి అంతా పాలకుర్తి అభివృద్ధిపైనే. ఆమె ఈ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలోకి నడిపిస్తూ, ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నారు. నిజమైన ప్రజాప్రతినిధి అంటే ఎలా ఉండాలో ఆమె చూపిస్తున్నారు. పాలకుర్తికి



ఒక భరోసాగా, నమ్మకంగా మారిన ఈ మహిళా నాయకురాలు మరిన్ని విజయాలు సాధించాలని, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనమూ కోరుకుందాం. ప్రజా నాయకురాలు ఝాన్సీరెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు.




# ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ బహిరంగ సభ వాల్ పోస్టర్లు విడుదల

**- సిఎల్సి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క బాలయ్య**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 17:



ఈనెల 24 ఆదివారం రోజున ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లను సిఎల్సి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క బాలయ్య విడుదల చేస్తూ పిలుపునిచ్చారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఆదివాసి హక్కుల పోరాట బహిరంగ సభ వేదిక వాల్పోస్టర్లను ప్రజా, దళిత, ఉపాధ్యాయ, విద్యార్థి, అంబేద్కర్ యువజన, సంఘాల ఆధ్వర్యంలో వాల్పోస్టర్ లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జక్క బాలయ్య మాట్లాడుతూ.. మధ్య భారతంలో ఆదివాసులను రెండున్నర దశాబ్దాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ల కంపెనీల కోసం వేటాడుతూ, హత్య చేస్తూ అక్కడ ఉన్న కోట్లాది రూపాయల విలువైన కనిజా సంపదలు ఆదానీ, అంబానీలకు అప్పజెప్పడం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తుందన్నారు. ప్రస్తుత కాలంలో ఆదివాసి ఉద్యమాలు బలంగా కొనసాగుతున్న నేపథ్యంలో సాల్వా, జుడుము, గ్రీన్ హ%శీ%ట్ సమాధాన్ ప్రహార్ ఆపరేషన్ తో పాటు జనవరి ఒకటి 2024 నుండి ఆపరేషన్ కగార్ పేరుతో పాషవికాసమైన హత్యకాండను కొనసాగిస్తూ 70 ఎన్కౌంటర్లలో 600 పైగా ఆదివాసులను, ఉద్యమకారులను హత్య చేసిందని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రశ్నించే గొంతికలను హత్య చేసిందే కాక నేడు చాలదన్నట్టుగా ఇంకా దారుణ మరణ కాండలు కొనసాగిస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ఘాటుగా ఆరోపించారు. 2026 మార్చి 31 వరకు మావోయిస్టు రహిత భారత్ ను నిర్మిస్తామని ప్రగడ్బలు పలుకుతున్న కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ప్రజలు మంచి తీర్పు చెప్తారన్నారు. ఈ ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ సభకు సి ఎల్ సి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం లక్ష్మణ్ అధ్యక్షతన జరగనుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలు మహేష్ కుమార్ గౌడ్, టి పి సి సి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ అరగోపాల్, పూనంనేని సాంబశివరావు, సిపిఐ ఎమ్మెల్యే జాన్ వెస్లీ, సిపిఎం ఆదివాసి సామాజిక కార్యకర్త సోనీ సోరితో పాటు మరి కొంతమంది హాజరు కారణాలని ఆయన అన్నారు. ఈ వాల్ పోస్టర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్న వారు టీపీఎఫ్ రాష్ట్ర కో కన్వీనర్ ఎడ్ల అంబన్న, బియ్యాని శ్రీశైలం, కుల నిర్మూలన పోరాట సమితి రాష్ట్ర నాయకుడు లక్ష్మీనారాయణ, జిల్లా కో కన్వీనర్ మంతటి పర్వతాలు, నల్లమల్ల కళాకారుడు జక్కగోపాల్, టి ఎన్ వి ఎఫ్ కన్వీనర్ గోరటి అనిల్ కుమార్, సి ఎల్ సి నాయకుడు పంబ్బలి బాలయ్య, బియ్యాని వెంకటేష్, నార్మల్ల లక్ష్మీనారాయణ, డిటిఎఫ్ నాయకుడు చారగొండ శ్రీశైలం, అమ్రాబాద్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీపీ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కుంద మల్లికార్జున్, అంబేద్కర్ యువజన సంఘం తాలూకా ప్రతినిధి సుధాకర్, యాదవ సంఘం నాయకుడు కాశన్న యాదవ్, మైనార్టీ నాయకులు మహమ్మద్ అలీ మరికొంతమంది పాల్గొన్నారు.

# వ్యక్తిగత దూషణలు చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకోండి

**-ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల బాహాబాహీ.**

**-ఇరువర్గాలను శాంతింపజేసిన పోలీసులు**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:




ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉంటూ వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. రాజనగరం గ్రామానికి చెందిన అంబటి రమేష్ అనే వ్యక్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పనిచేస్తూ ప్రతిపక్షాలపై నిత్యం సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత దూషణలకు దిగుతూ స్థాయిని మరిచి పోస్టింగులు పెడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. మార్కెట్ డైరెక్టర్ పై సోషల్ మీడియా వేదికగా ఆదివారం వ్యక్తిగత దూషణలకు దిగినట్లు ఆరోపిస్తూ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు భారీ సంఖ్యలో బిఆర్ఎస్ నాయకులు తరలివచ్చారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు బాహా బాహికి దిగి ఒకరిపై మరొకరు తీవ్ర ఆరోపణలు చేసుకున్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పట్టణ ఎస్సై హరిప్రసాద్ తమ సిబ్బందితో వచ్చి ఇరువర్గాలను శాంతింపజేశారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు సమీపంలోని అంబేద్కర్ చౌక్ లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ మాట్లాడుతూ అంబటి రమేష్ అనే వ్యక్తి తన స్థాయిని మించి సోషల్ మీడియా వేదికగా చిన్న పెద్ద అనే తేడా లేకుండా ఇంట్లో ఉన్న మహిళలను కూడా బయటికి లాగుతూ దూషణలకు దిగుతున్నాడని ఆరోపించారు. అంబటి రమేష్ తీరుపై రెండు నెలల క్రితమే తమ అధినేత మాజీ మంత్రి నిరంజన్ రెడ్డితో కలిసి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు ఫిర్యాదు చేశామని గుర్తు చేశారు. ప్రభుత్వం అధికారంలో ఉన్నంత మాత్రాన ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత పోలీసులకు ఉందన్నారు. ప్రతిపక్ష పార్టీలో ఉన్న బిసి నేతలపై బీసీ కుక్కతో మొరిగిస్తున్నారని ఎమ్మెల్యే మెగా రెడ్డిపై తీవ్ర ఆరోపణలు చేశారు. అనంతరం అంబటి రమేష్ పై వనపర్తి రూరల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మార్కెట్ మాజీ డైరెక్టర్ విజయ్ కుమార్, సోషల్ మీడియా అధికార ప్రతినిధి నందిమల్ల అశోక్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో సేవలాల్ మహారాజ్‌కు ప్రత్యేక పూజలు

**- వందలాదిగా పాల్గొన్న బంజారా నాయకులు...**

**- తండా తండాలో మాఘమాసం రోజుల్లో సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు ఉంటాయంటున్న బంజారా పెద్దలు...**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతి నిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 17:



భక్తిశ్రద్ధలతో ప్రతి ఏటా ప్రతి తండాలో మాఘమాసం రోజుల్లో బంజారా నాయకుల కులదైవమైన సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో ఆదివారం గిరిజన సేవా సంఘం, గిరిజన ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ కు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ పూజాలు చేయడం ద్వారా వారి గ్రామాలలో పంటలు మంచిగా పండాలని, పాడి పశు వులు ఆరోగ్యంగా ఉండాలని నమ్మకంతో పూజలు నిర్వహిస్తారు. గ్రామాల్లో ఎలాంటి గాలికుంటు వ్యాధులు, ప్రజలకు అనారోగ్యాలకు గురికాకుండా ఉండే విధంగా సేవాలాల్ మహారాజ్ కాపాడుతారని బంజారాలు నమ్మకంతోటి ఈ పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అచ్చంపేట పట్టణంలో ఉన్న బంజారా పెద్దలు, ఉద్యోగస్తులు, యువకులు అందరూ కలిసి పెద్ద ఎత్తున సేవలాల్ మహారాజ్ పూజలు చేస్తూ పెద్ద ఎత్తున కార్యక్రమం నిర్వహించడం జరిగినది. అమ్మవారికి స్వీట్స్, పండ్లు, పూలలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సేవా సంఘం అధ్యక్షుడు లచ్చు నాయక్, ప్రధాన కార్యదర్శి దగ్న నాయక్, ప్రచార కార్యదర్శి ఆర్ భరత్, ఎమ్ రాములు, గిరిజన ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకుడు బిచ్య నాయక్, అచ్చంపేట మాజీ జెడ్పిటిసి మంత్రియ నాయక్, మూడో వార్డు కౌన్సిలర్ సోమ్లా నాయక్, బిజెపి రాష్ట్ర నాయకుడు మంగ్య నాయక్, ధర్మ నాయక్, బీఆర్ఎస్ నాయకుడు గోపాల్ నాయక్ లతో పాటు పెద్ద ఎత్తున మహిళలు, యువకులు, బంజారా నాయకులు పాల్గొనడం జరిగినది.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**తొర్రూర్ ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 17**

గత రెండు రోజులుగా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో,ఆదివారం జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకాన్ ఐపిఎస్ ఆదేశాల మేరకు తొర్రూర్ డీఎస్పీ కృష్ణ కిషోర్,సీఐ,తొర్రూర్ ఎస్ఐ, పెద్ద వంగర ఎస్ఐ, తహసీల్దార్, ఎంపీడీవో, ఏఈలతో కలిసి పలు ప్రాంతాల్లోని చెరువులు,వాగులు లెవల్ కల్వర్ట్లను సందర్శించారు. ఈ సందర్శనలో పెద్ద వంగర పోలీస్ స్టేషన్ పరిధిలోని వడ్డెకోతపల్లి లెవల్ కల్వర్ట్లను సందర్శించడం జరిగింది. అనంతరం డీఎస్పీ ప్రజలకు కింది సూచనలు చేయడం జరిగింది.

పోలీస్ అధికారులను, స్థానిక ప్రజలను అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీట మునిగిన రోడ్లు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దని, చేపల వేటకు వెళ్లవద్దని, పశువుల కాపర్లు చెరువులు, వాగులు దాటవద్దని, యువకులు సెల్ఫీల కోసం నీటి ప్రవాహం వద్దకు వెళ్లవద్దని సూచించారు. అత్యవసర సమయాల్లో డయల్ 100 కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే వాగుల వద్ద పోలీస్ పెట్రోలింగ్‌ను పెంచి ప్రమాద హెచ్చరికలను తెలియజేసేలా పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేశారు. చెరువులు, వరద నీటి ఉధృతిని దృష్టిలో ఉంచుకొని వంతెనలు, చప్టలపై బారికేడ్లు ఏర్పాటు చేసి, ప్రమాదాలకు గురికాకుండా వాహనాల రాకపోకలను నిషేధించాలని సంబంధిత పోలీస్ అధికారులకు సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా,వివిధ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ తెలిపారు.వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు



నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు,కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదని హెచ్చరించారు.

వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్ కు కాల్ చేయవచ్చని చెప్పారు.


# ఆదర్శ నాయకుడు ముద్దం శ్రీనివాస్‌రెడ్డి

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 17**

నమ్మిన సిద్ధాంతం కోసం తుది శ్వాస వరకు కట్టుబడి ఉన్న ఆదర్శ నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి అని ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు,అమ్మాపురం మాజీ ఎంపీటీసీ ముద్దం విక్రమ్ రెడ్డి తెలిపారు.

ఎమ్మెస్సార్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిస్టు నాయకుడు ముద్దం శ్రీనివాస్ రెడ్డి 10వ వర్ధంతి కార్యక్రమం ఆదివారం డివిజన్ కేంద్రంలోని అన్నారం రోడ్డు లో నిర్వహించారు. అనంతరం గోశాల షెడ్డు నిర్మాణానికి రూ.6 వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి స్థూపానికి, విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ...నమ్మిన సిద్ధాంతం పట్ల, పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం, అచంచల విశ్వాసం ఉన్న వ్యక్తి శ్రీనివాస్ రెడ్డి అని, పాలకుర్తి నియోజకవర్గం లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిది అన్నారు. సంఘటిత, అసంఘటిత కార్మికుల సమస్యల పరిష్కారానికి శ్రీనివాస్ రెడ్డి అనేక పోరాటాలు నిర్వహించాడని గుర్తు చేశారు. అన్ని రకాల దోపిడీల నుండి సమాజాన్ని విముక్తి చేసేందుకు తన జీవితాన్నే అంకితం చేసిన కామ్రేడ్ ముద్దం స్వప్నాన్ని సాకారం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని తెలిపారు. నేటి తరం శ్రీనివాస్ రెడ్డి ఆశయాలను,ఆదర్శాలను పుణికి పుచ్చుకొని ప్రజా సమస్యల పరిష్కారానికై అలుపెరుగని పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఓమ బిక్షపతి, బొల్లం అశోక్, ఎండి యాకూబ్,గణపురం లక్ష్మణ్, కోటగిరి కాంతం, మల్లయ్య, ఎల్లయ్య, వెంకన్న,కృష్ణమూర్తి, రాములు, రామ్మూర్తి, రజనీకాంత్, యాకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.







# తండాలో ఘనంగా తీజ్ వేడుకలు

**తొర్రూరు ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఒరుగంటి సైదులు ఆగస్టు 17**

గిరిజనుల సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే తీజ్ వేడుకలను మండలంలోని మడిపల్లి శివారు సోమవరపు కుంట తండా ఘనంగా జరుపుకున్నారు. తండాల్లో వేడుకలు వైభవంగా నిర్వహించారు.9 రోజుల పాటు పూజలు చేసి పెంచిన మొలకల బుట్టలను స్థానిక ఆలయాల్లో ఉంచి పూజలు చేశారు.అనంతరం పెళ్లికాని యువతులు, చిన్నారులు మొలకల బుట్టలను ఎత్తుకొని తండాలో ఊరేగింపు నిర్వహించారు.అనంతరం గోధుమ బుట్టలను ఒకచోట ఉంచి పూజలు నిర్వహించారు. చివరగా తీజ్ బుట్టలను సమీప జలాశయాల్లో వదిలారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బానోత్ సాగర్, తండా వాసులు బానోతు నారాయణ నాయక్, బానోత్ మంగ్య నాయక్, గుగులోత్ వెంకన్న, బానోత్ వీరన్న,బానోత్ జగన్,మంగీలాల్, బానోత్ చందు,జుంకీలాల్,కస్న, హరికిషన్, సర్దార్, జ్ఞాన తేజ,ధానియల్ తదితరులు పాల్గొన్నారు.